క్లుప్తంగా

రైతుబజార్‌లో వైద్యశిబిరం



హోమియో మందు వేస్తున్న వైద్యుడు

విజయనగరం: నగరంలోని ఆర్అండ్‌బీ రైతుబజార్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా హోమియో వైద్యుడు గాడి ప్రసాద్ మాట్లాడుతూ, కండ్ల కలకల పట్ల ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. కలకలు అనేది కేవలం ఇన్‌ఫెక్షన్ మాత్రమేనని, అంధత్వానికి కారణం కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారి సీహెచ్‌వీ సతీష్, సూపర్‌వైజర్ ఎం. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గొర్లిపేట జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గిరిబాల లబ్ధిదారులతో సమావేశమై నిర్మాణాలు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన వనరులను ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈ పవన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో ఆదాయం

డెంకాడ: పెరటకోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం చేకూరుతుందని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని జొన్నాడలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీ రాజ్‌కుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు శనివారం కోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, సర్పంచ్ కోరాడ రమణి, ఎంపీటీసీ సభ్యురాలు త్రిపురగిరి దేవి, వైఎస్సార్ సీపీ నాయకుడు కోరాడ కోటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

విజయనగరం అర్బన్: జిల్లాలోని వసతి గృహాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ సభ్యులు శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. తొలుత పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్, వాచ్‌మెన్, ట్యూటర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌లో అదనంగా మరుగుదొడ్లు, స్నానాల గదులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. సునీల్, ఎస్.నాగభూషణం, సభ్యులు బి.రవికుమార్, ఎ.సుమన్, శ్రావణ్‌కుమార్, హరికృష్ణ, పోలినాయుడు, భానుప్రసాద్, రమేష్, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

24 మందికి ఉద్యోగాలు



విద్యార్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు

విజయనగరం అర్బన్: గాజులరేగ పరిధిలోని సీతం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 24 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి తెలిపారు. డిప్లమో ఇన్ ఆటో మొబైల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, బీబీఏ, ఎంబీఏ విద్యార్థులు ఎంపికల్లో పాల్గొని ఉద్యోగాలు సంపాదించారని చెప్పారు. విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మారుతి జయభేరి విశాఖ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మజ్జి రామునాయుడు, విజయనగరం శాఖ క్లస్టర్ ఇన్‌చార్జ్ సాయి కిషోర్, ట్రైనీ హెచ్‌ఆర్ దినేష్ పంచగట్ల పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు..

- పనులు చేసిన వెంటనే బిల్లుల చెల్లింపు
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు
- విజయనగరం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష



విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ముత్యాలనాయుడు

విజయనగరం అర్బన్: నిధులకు కొరత లేదని, అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి విజయనగరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, గృహనిర్మాణం, టిడ్కో, ఉపాధిహామీ, పంచాయతీ, విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల వారీగా సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుని నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పట్టణంలోని రహదారులను విస్తరించి, అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అంబటి సత్రం జంక్షన్, కొత్తపేట అంతర్ జిల్లా ఆర్అండ్‌బీ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. పెద్దచెరువులో పూడికలు తొలగించేందుకు సుమారు రూ.2 కోట్లు అవసరమని తెలిపారు. ముషిడిపల్లి పైప్‌లైన్‌ను రూ.53 కోట్లతో మార్చాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో జల్‌జీవన్ మిషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందుకే నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు. డిప్యూటీ స్పీకర్ కోరిక మేరకు విజయనగరం మండలంలో అదనంగా ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, పట్టణంలోని గాజులరేగలో రైతుభరోసా కేంద్రం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం చక్కని కార్యక్రమమని.. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం వల్ల స్థానిక సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని, ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జల్‌జీవన్ మిషన్ పనులను ప్యాకేజీ రూపంలోనే కాకుండా అవసరమైతే విడివిడిగా టెండర్లు పిలిచి, పనులను యుద్ధప్రాతిపతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ కె..మయూర్‌అశోక్, డీఆర్‌ఓ ఎం.గణపతిరావు, సీపీఓ బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

సమస్యలు పరిష్కరించండి

- ఏఐటీయూసీ వినతి



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్. రంగరాజు, జలగడుగుల కామేష్ కోరారు. ఈ మేరకు కార్మికులతో కలిసి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును శనివారం స్థానిక జెడ్పీ గెస్ట్‌హౌస్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాటాడుతూ, ఆప్కాస్‌లో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు. ఎటువంటి సమాచారం లేకుండా 60 ఏళ్లు దాటిన వారిని తొలగించడంతో ప్రస్తుతం వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. తొలగించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని కోరారు. పారిశుధ్య విభాగంలో ఆప్కాస్‌లో ఉన్న ఖాళీలన్నీ భర్తీ చేయాలని, అలాగే రాష్ట్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి పెద్దపీట



గాంధీనగర్ కాలనీలో రిగ్గింగ్ పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ బంగారు సరోజిని, తదితరులు

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో పవర్ బోరు ఏర్పాటుకు సంబంధించిన రిగ్గింగ్ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సహకారంతో ఆయా వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధి శూన్యమని.. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మాత్రం శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే పలు వార్డుల్లో సీసీ రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. పట్టణ వాసులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జానాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులు



బూడివీధిలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: నగరంలోని 12వ డివిజన్ బూడివీధి పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శనివారం శంకుస్థాపనలు చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు ఎమ్మెల్యేను, తదితరులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రూ. 20 లక్షలతో చేపట్టనున్న రహదారులు, కాలువల పనులను కోలగట్ల శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రేగాన రూపాదేవి మాట్లాడుతూ, తమ డివిజన్‌లో ఇప్పటివరకు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో జరిగాయన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలలో కూడా అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ పనిచేస్తున్నాయన్నారు. పైడితల్లమ్మ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ వెత్సా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమస్యలు తెలియజేసిన వెంటనే డిప్యూటీ స్పీకర్ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జోనల్ ఇన్‌చార్జ్ ముచ్చు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొంగ భానుమూర్తి, డొంకాడ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల వివరాలు తెలియజేయండి

- డీఎంహెచ్‌ఓ భాస్కరరావు



చిత్ర స్కానింగ్ సెంటర్ సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: సీజనల్ వ్యాధుల వివరాలను తెలియజేయాలని డీఎంహెచ్‌ఓ ఎస్.భాస్కరరావు తెలిపారు. పట్టణంలోని ఎస్‌వీ, ఎస్ఎస్, ఎంఎస్ ఆస్పత్రులతో పాటు చిత్ర స్కాన్ సెంటర్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం స్కానింగ్‌లు తీయాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎపిడెమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడితో మానసిక సమస్యలు

- డాక్టర్ మౌనిక తేజస్విని



స్ట్రీట్ ప్లే నాటకాన్ని ప్రదర్శిస్తున్న నర్సింగ్ విద్యార్థులు

విజయనగరం ఫోర్ట్: వ్యసనాలకు బానిస కావడం, ఒత్తిడి, ఆందోళనల వల్ల మానసిక సమస్యలు వస్తాయని ప్రముఖ మానసిక వైద్యురాలు తేజస్విని అన్నారు. శనివారం స్థానిక కేఎల్ పురంలో లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులతో స్ట్రీట్ ప్లే అనే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జ్ఞాపకశక్తి సమస్యలు, పరీక్షల భయం, ఓటమి భయం, ఒంటరితనం వంటి సమస్యలతో బాధపడేవారు 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ సీహెచ్ రాజు, ఎం.సంతోష్‌కుమార్, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం



డెంకాడ: విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న ఎంఈఓ వెంకటరమణ, తదితరులు



భోగాపురం: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న ఎంఈఓ చంద్రమౌళి

డెంకాడ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఎంఈఓ -1 కె. వెంకటరమణ అన్నారు. మండలంలోని పినతాడివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో సెమిస్టర్ -2 పాఠ్య పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగు, ఆంగ్ల భాషల్లో పాఠ్యపుస్తకాలను తయారు చేశారన్నారు. సెప్టెంబర్‌లో అందించాల్సిన సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను ఈ నెలలోనే అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజశేఖర్, సీఆర్‌పీ అట్టాడ భాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కాం కాంప్లెక్స్ పరిధిలో..

భోగాపురం: మండలంలోని ముక్కాం కాంప్లెక్స్ పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొంగవానిపాలెం, బమ్మిడిపేట, రామచంద్రపేట పాఠశాలలను ఎంఈఓ-2 బాలిపల్లి చంద్రమౌళి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీపై ఆరా తీశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడు - నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు సెమిస్టర్ -2 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆళ్ల వెంకటేశ్వరరావు, పి.శివప్రసాద్, సీఆర్ఎంటీ మాత శేషుబాబు, పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమిస్టర్ -2 పుస్తకాలను ఎంఈఓ రాజ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. శంకరరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ మంత్రిని కలిసిన ప్రజా ప్రతినిధులు



ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తోన్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విజయనగరం: జిల్లా ఇన్‌చార్జి మంత్రి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గాల సమీక్ష సమావేశాల్లో భాగంగా శనివారం జిల్లాకు వచ్చిన ఆయన విజయనగర నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆహ్వానం మేరకు ఆయన నివాశానికి వెళ్లారు. ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కోలగట్ల నివాసానికి వెళ్లి బూడి ముత్యాలనాయుడును కలిసి సత్కరించారు. అనంతరం విజయనగరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను ఇన్‌చార్జ్ మంత్రికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పరిచయం చేశారు.

పూసపాటిరేగ పీహెచ్‌సీలో విజిలెన్స్ తనిఖీలు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విజిలెన్స్, డ్రగ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం ప్రాంతీయ విజిలెన్స్ సీఐ బి. సింహాచలం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. లలిత ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టి మందుల వినియోగంపై ఆరా తీశారు. మందుల నిల్వకు, రికార్డుల్లోని వివరాలకు వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు డాక్టర్ ప్రమీలాదేవిని ప్రశ్నించారు.

సీఎం జగన్ పాలన సువర్ణ అధ్యాయం

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



నెల్లిమర్ల రూరల్: జరజాపుపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కొనియాడారు. పట్టణ పరిధిలోని జరజాపుపేటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, కమిషనర్ బాలాజీప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్లు జానాప్రసాద్, మద్దిల వాసు, నౌపాడ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నల్లి కృష్ణవేణి, పాండ్రంకి సత్యవతి, అవనాపు సత్యనారాయణ, నల్లి శ్రీను, నల్లి శేఖర్, ఎంఎం నాయుడు, పోలుబోతు నారాయణమూర్తి, తుమ్మ నారాయణమూర్తి, మద్దిల శ్రీను పాల్గొన్నారు.

గొప్ప లక్ష్యంతో శిబిరాలు..

విజయనగరం: ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అందించాలన్న గొప్ప లక్ష్యంతో జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు అన్నారు. నగరంలోని 37, 38, 39, 40, 41 డివిజన్లకు సంబంధించి ఆయా సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు కడియాల రామకృష్ణ, తొగురోతు సంధ్యారాణి, వింత ప్రభాకర్ రెడ్డి, బోనెల ధనలక్ష్మి, సుంకరి నారాయణ స్వామి పాల్గొన్నారు.

11 రకాల సేవలు..

డెంకాడ: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నట్లు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని జొన్నాడ, అక్కివరం గ్రామాల్లో జగనన్న శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, ఎంపీడీఓ స్వరూపారాణి, జొన్నాడ, ఆకులపేట, అక్కివరం సర్పంచ్‌లు కోరాడ రమణి, సువ్వాడ రమేష్, కంది కిరణ్, జొన్నాడ, పెదతాడివాడ ఎంపీటీసీ సభ్యులు త్రిపురగిరి దేవి, పొంతపల్లి జగన్నాథం, పోలిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు కోరాడ కోటినాయుడు, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, పలు శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

చారిత్రాత్మకం

పూసపాటిరేగ: జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చారిత్రాత్మకమని ఎంపీడీఓ జి. రామారావు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. పూసపాటిరేగ గ్రామ సచివాలయం-1 పరిధిలో సురక్ష శిబిరం నిర్వహించి 1282 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇ.భాస్కరరావు, వ్యవసాయ అధికారి కె.సీలిమ, ఏపీఓ రత్నమాల, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, ఏపీఎం పెంటంనాయుడు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, మహంతి లక్ష్మణరావు, టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు శ్రీరామరక్ష

భోగాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు శ్రీరామ రక్ష లాంటిదని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ముంజేరు, కవులవాడ సచివాయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించి, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కొండపు రాజరెడ్డి, పూడిక నూకరాజు, పిడుగు రాంబాబు, అప్పురభుక్త పైడినాయుడు, పోతిరెండి గోపి, తహసీల్దార్ బంగారురాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఈఓపీఆర్‌డీ సురేష్, ఏపీఓ ఆదిబాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిశోర్, ఎంఈఓ రమణమూర్తి, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



విజయనగరం: దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, తదితరులు



డెంకాడ: జొన్నాడలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పూసపాటిరేగ: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ రామారావు, శ్రీనివాసరావు, జనార్ధనరావు, తదితరులు



భోగాపురం: లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి



